# ఒక నిజమైన ప్రేమకథ



డాన్ క్రో

# ఒక నిజమైన ప్రేమకథ

వేశ్యతో లోతుగా ప్రేమలో పడిన ఒక వ్యక్తిని గూర్చిన ప్రేమకథను మీతో చెప్పాలని ఇష్టపడుచున్నాను. వీరికి వివాహమై పిల్లలు పుట్టిన తరువాత ఈ స్త్రీ తిరిగి తన పాపపు జీవితమును కొనసాగించుటకు ప్రారంభించినది. ఈ విధముగా జీవించుట వలన ఆమె వీధులలో దిక్కులేనిదిగా విడువబడెను. చాలా వెదకిన తరువాత ఆమె భర్త చివరికి ఆమెను కనుగొని ఈ విధముగా ఆమెతో చెప్పెను. ఇకమాదట నీవు వ్యభిచారిణిగా ఉండకూడదు, నీవు వేరొకనితో పడుకొనకూడదు, నేనెప్పటికీ నీవాడను నీవు నాదానివై ఉండవలెను. ఆమెను ఇంకను ఎంతగానో ప్రేమించుచున్నాడు గనుక అతడు ఈ విషయమును చెప్పెను.

ఈ వ్యక్తి పేరు హోషేయా అని, అతని భార్య పేరు గోమెరు అని మరియు వీరికథ బైబిలు గ్రంథములో ఉన్నదని మీకు తెలుసా? మనము దేవునితో సంబంధమును గురించి జాగరూకత మరియు శ్రద్ధ లేనివారమైనప్పటికి దేవునికి మనపట్ల ఉన్న గొప్ప ప్రేమను అర్థం చేసికొనుటకు ఈ కథను

బైబిలు గ్రంథములో ఉన్నదని మీకు తెలుసా? మనము దేవునితో సంబంధమును గురించి జాగరూకత మరియు శ్రద్ధ లేనివారమైనప్పటికి దేవునికి మనపట్ల ఉన్న గొప్ప ప్రేమను అర్థం చేసికొనుటకు ఈ కథను బైబిలు గ్రంథములో వ్రాయించెను. బైబిలు గ్రంథములోని గొప్ప చర్చనీయాంశములలో ప్రేమ ఒకటి. "దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను." (రోమా 5:8)

పాపులను చేర్చుకొని వారితో కూడ భోజనము చేయుచున్నాడని పరిసయ్యులును శాస్త్రులును సణుగుకొనుచుండా యేసుప్రభువు వారితో ఈ ఉపమానము చెప్పెను – "మీలో ఏ మనుష్యునికైనను నూరు గొఱ్ఱెలు కలిగియుండగా వాటిలో ఒకటి తప్పిపోయినయెడల అతడు తొంబదితొమ్మిదింటిని అడవిలో విడిచిపెట్టి, తప్పిపోయినది దొరుకువరకు దానిని వెదక వెళ్ళడా? అది దొరికినప్పుడు సంతోషముతో దానిని తన భుజములమీద వేసికొని యింటికి

వచ్చి తన స్నేహితులను పొరుగువారిని పిలిచి మీరు నాతోకూడ సంతోషించుడి, తప్పిపోయిన నా గొఱ్ఱె దొరికినదని వారితో చెప్పును గదా. అటువలె మారుమనస్సు అక్కరలేని తొంబదితొమ్మిదిమంది నీతిమంతుల విషయమై కలుగు సంతోషముకంటె మారుమనస్సుపొందు ఒక్క పాపి విషయమై పరలోకమందు ఎక్కువ సంతోషము కలుగును.”

**(లూకా 15:3-7)**

యేసుప్రభువు వెదకుచున్న తప్పిపోయిన ఆ చిన్న గొఱ్ఱె పిల్లవు నీవేనా? ప్రవక్తయైన యెషయా చెప్పినదేమనగా, “మనమందరము గొఱ్ఱెలవలె త్రోవ తప్పిపోతిమి. మనలో ప్రతివాడును తనకిష్టమైన త్రోవకు తొలిగెను. యెహోవా మనయందరి దోషమును అతని (యేసుక్రీస్తు) మీద మోపెను”

**(యెషయా 53:6)**

సంఘ సంబంధమైన యుద్ధం జరిగే సమయములో ఒక యువ సైనికునికి తన సహోదరి మారుమనస్సుపొంది యేసును రక్షకునిగా అంగీకరించమని కోరుచు ఉత్తరము వ్రాసినది. ఈ ఉత్తరమునకు జవాబు ఇచ్చుచుండగా,

ప్రక్కనే నిలిచియున్న ఒక మతగురువు ఆ యవ్వనస్తుడిని చూచి, నీవు నీ జీవితాన్ని యేసు క్రీస్తుకు సమర్పించుకోమని బ్రతిమాలుకొనెను. చివరికి ఆ సైనికుడు తానే స్వయంగా మోకరించి ఇష్టపూర్వకముగా తన జీవితాన్ని రక్షకుడైన యేసు ప్రభువుకు సమర్పించుకొనెను. కొంతకాలం తరువాత యుద్ధంలో ఆ సైనికుడు చనిపోయెను. అతని సమాధి కార్యక్రమములో ఆ మతగురువు, అతని ముఖమును చూచి, ఆ రాత్రి నీ జీవితమును యేసుప్రభువునకు సమర్పించుకొనువరకు నేను వేచియున్నందుకు సంతోషించుచున్నానని చెప్పెను.

మరి నీ విషయమేంటి? నీవుకూడా యేసును రక్షకునిగా అంగీకరించవలెనని నిన్ను ప్రేమించుచున్న దేవుడు కోరుచున్నాడు.

బైబిలు గ్రంథములో ఒక సుంకరి తనను తాను తగ్గించుకొని "ఆకాశంవైపు కన్నులెత్తుటకైనను ధైర్యము చాలక రొమ్ముకొట్టుకొనుచు - దేవా, పాపినైన నన్ను కరుణించుమని, పలికెను." (లూకా 18:13) దేవుడు అతనిని అంగీకరించి, అతని పాపములను క్షమించి, నీతిమంతునిగా తీర్చెను.

బైబిలు గ్రంథములో మరొక వ్యక్తి తన ప్రాణముతో - నా ప్రాణమా, అనేక సంవత్సరములకు విస్తారమైన ఆస్తి నీకు సమకూర్చబడియున్నది. సుఖించుము, తినుము, త్రాగుము, సంతోషించుమని చెప్పుకొందుననుకొనెను. అయితే దేవుడు వెఱ్ఱివాడా యీ రాత్రి నీ ప్రాణము నడుగుచున్నారు, నీవు సిద్ధపరచినవి ఎవనివగునని అతనితో చెప్పెను.
(లూకా 12:19-20)

మరి నీ సమాధానమేమిటి? నీవు ఏ వ్యక్తివలె ఉండాలనుకుంటున్నావు? మతగురువుతో మాటలాడిన ఆ సైనికుడు ఆలస్యము చేయకుండా చేసిన తీర్మాణమును బట్టి మతగురువు చాలా సంతోషించెను. మరి నీవు ఈ దినము ఏ నిర్ణయం చేయాలనుకుంటున్నావు?

"యేసుక్రీస్తు మన నిమిత్తము తన ప్రాణము పెట్టెను గనుక దీనివలన ప్రేమ యెట్టిదని తెలుసుకొనుచున్నాము." (1 యోహాను 3:16) "దేవుడు మనయెడల తన ప్రేమను వెల్లడిపరచుచున్నాడు, ఎట్లనగా మనమింకను పాపులమై యుండగానే క్రీస్తు మనకొరకు చనిపోయెను." (రోమా 5:8)

"ఈ కార్యము ద్వారా యేసుక్రీసును ప్రేమించువారికి తాను వాగ్ధానము చేసిన రాజ్యమునకు వారసులుగా ఉండుటకు దేవుడు నిన్ను ఏర్పరచుకొనెను." (యాకోబు 2:5)

బైబిలు గ్రంథములో ఒక దొంగ ఏడుస్తూ "ఆయనను చూచి - యేసూ, నీవు నీ రాజ్యములోనికి వచ్చునప్పుడు నన్ను జ్ఞాపకము చేసికొనుమనెను. అందుకాయన వానితో - నేడు నీవు నాతోకూడ పరదైసులో ఉందువని నిశ్చయముగా నీతో చెప్పుచున్నాననెను." (లూకా 23:42-43) కృపచేత మనము రక్షింపబడినవారము. (ఎఫెసీ 2:5)

ఈ దినమే దేవుని పిలుపును గురించి జాగ్రత్తగా ఆలోచించు. ఏది మంచో ఏది చెడో, నీకేది కావలయునో ఎన్నుకునే స్వతంత్రత నీకు వున్నది. కావున ఖచ్చితముగా నీవు ఒక మంచి తీర్మాణము చేయవలయును.

ఈ దినమే యేసుక్రీస్తు ప్రేమకు ప్రతిస్పందించి ఆయనకు ప్రార్థన చేయవలెనని కోరుచున్నాడు.

# ప్రార్థన

ప్రియమైన పరలోకమందున్న తండ్రీ, మీ ప్రియ కుమారుడైన యేసుక్రీస్తు నామములో నన్ను పిలిచినందుకు వందనములు. నేను పాపిని అని ఒప్పుకొనుచున్నాను. మీ ప్రియ కుమారుడైన యేసుక్రీస్తు సిలువపై తన పరిశుద్ధమైన రక్తమును చిందించి, నా పాపముల నిమిత్తము మరణించి, మూడవ దినమున తిరిగి లేచెనని విశ్వసించుచున్నాను. నేను చేసిన పాపములకు పశ్చాతాపము నొందుచు వాటిని విడిచిపెట్టుచున్నాను. పాపినైన నన్ను కరుణించి, నన్ను క్షమించి, పరిశుద్ధపరచండి. నాకు వ్యతిరేకముగా తప్పు చేసినవారిని క్షమించుటకు నాకు సహాయము చేయండి. మీ సమాధానము నాకు దయచేయండి. ఆమెన్.

"పాపులను రక్షించుటకు క్రీస్తు యేసు లోకమునకు వచ్చెనను వాక్యము నమ్మతగినదియు పూర్ణాంగీకారమునకు యోగ్యమైనదియునై యున్నది." (1తిమోతి 1:15)

నీవు తప్పకుండా పరిశుద్ధ గ్రంథమైన బైబిలు ప్రతిరోజు చదువుటకును, ప్రతి ఆదివారము మందిరమునకు వెళ్ళుటకు జాగ్రత్తపడుము.

**JESUS MEDIA NETWORK**
Post Box 13
Tirupati 51757, AP, INDIA

www.wondersoftheword.org
jesusmedianetwork@hotmail.com

**DON & DANA KROW**
10065 Sun Ridge Circle
Rogers, AR 72756, USA
www.krowtracts.com
www.delessons.org
donkrowministries@gmail.com